Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 28] AMARAVATI, TUESDAY, 23rd JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd July, 2019.

## L. A. BILL No. 28 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) ACT, 1993.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Regulation of trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Act, 2019. *Short title and Commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh (Regulation of trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993, for section 6, the following shall be substituted, namely,- *Substitution of section 6.* (Act No. 15 of 1993)

"Regulation of selling by Shop, by Bar and by In-House licenses

6. (1) Notwithstanding anything contained in the Andhra Pradesh Excise Act, 1968, and the rules made thereunder, on and from the appointed date, and subject to such Rules as may be made in this behalf, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf shall have the exclusive privilege of selling by Shop for the whole of the State of Andhra Pradesh and no other person shall be entitled to any privilege of selling by Shop for the whole or part of the State.

(2) The privileges of selling by Bar and selling by In-House shall be regulated by the rules made by the Government in that behalf.

(3) Notwithstanding anything contained in section 5, it shall be competent for the Government to provide in such rules any transitional arrangements for carrying on the trade by Shop, as regulated under such rules comes into being and also with regard to the stocks of Indian Made Foreign Liquor and Foreign Liquor remaining on the appointed date with Shop".

## STATEMENT OF OBJECTS AND REASONS

At present, the retail trade of selling by Shop in IMFL & FL is carried on by private retailers and the activity is governed by the A.P. Excise (Grant of license of selling by Shop and conditions of license) Rules, 2012.

The Government have noticed that most of the Shop licensees are resorting to serious violations in wilful contravention of the Rules and breach of license conditions. Booking of number of cases, suspension of licenses and levy of heavy compounding fees have not deterred the licensees from further indulging in such violations/crimes. The unabated violations being committed by the Shop licensees have assumed serious proportions leading to public outcry. The civil society in general and the women organizations in particular are increasingly becoming restless against such continued violations.

The Government are determined to eradicate such violations in retailing by Shop, by enforcing strict regulation through retailing by public sector organisation. Accordingly, the Government have decided that, on and from the appointed date, the A.P. State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf shall have the exclusive privilege of selling by Shop for the whole of the State of Andhra Pradesh.

To achieve the above objective in view, it is decided to amend the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993.

The Bill seeks to give effect to the above decision.

**K.NARAYANA SWAMY,**

DEPUTY CHIEF MINISTER (CT & EXCISE).

# MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2), 2 of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notification or rules so issued or made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the both the Houses of the State Legislature and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation is thus of normal type and are mainly intended to cover matters of procedure.

**K.NARAYANA SWAMY,**

DEPUTY CHIEF MINISTER (CT & EXCISE).

## MEMORANDUM UNDER RULE-95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Regulation of trade in Indian Made Foreign Liquor, Foreign Liquor (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K.NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER (CT & EXCISE).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 28వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము మరియు ప్రారంభము.*

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతముచేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార (క్రమబద్ధీకరణ) చట్టము, 1993 యొక్క 6వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- *6వ పరిచ్ఛేదమును ఉంచుట. (1993లోని 15వ చట్టము.)*

"దుకాణము ద్వారా, బార్ ద్వారా మరియు ఇన్-హౌస్ ద్వారా లైసెన్సుల క్రమబద్ధీకరణ

6(1) ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968లోను మరియు అందుచేయబడిన నియమములలోను ఏమి ఉన్నప్పటికిని, నియత దినమున మరియు అప్పటినుండి ఈ విషయములో చేయబడిన నియమములకు లోబడి, కంపెనీల చట్టము, 2013 క్రింద ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వామ్యత్వము కలిగిన, నియంత్రణ కలిగిన మరియు ప్రాధికారము పొందినట్టి మరొక కార్పొరేషన్ గాని నియత దినమున మరియు అందుచేయబడిన నియమములననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికి దుకాణము ద్వారా విక్రయించే కేవలము విశేషాధికారము కలిగి ఉండును మరియు ఏ ఇతర వ్యక్తియు రాష్ట్ర మంతట లేదా అందలి భాగములో దుకాణము ద్వారా విక్రయించే ఎట్టి విశేషాధికారమును కలిగివుండరు.

(2) బార్ ద్వారా విక్రయమును మరియు ఇన్-హౌస్ ద్వారా విక్రయమును ఈ విషయములో ప్రభుత్వము చేయబడిన నియమముల ద్వారా క్రమబద్ధీకరించబడును.

(3) 5వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, అమలులోకి వచ్చినట్టి నియమముల క్రింద వ్యాపారము క్రమబద్ధము చేయబడిననే తప్ప, దుకాణము ద్వారా, నిర్వహించేందుకు పరివర్తనకాలిక ఏర్పాట్లను అట్టి నియమములలో పొందుపరచుటకు ప్రభుత్వము సామర్థ్యమును కలిగి ఉండును. మరియు నియత దినమున మిగిలిన కాలావధికి స్వదేశంలో తయారైన విదేశీ మద్యము మరియు విదేశీ మద్యము నిల్వలకూ దుకాణము".

## ఉద్దేశాలు - కారణాలు

ప్రస్తుతము ఐఎమ్ఎఫ్ఎల్ & ఎఫ్ఎల్‌ను దుకాణము ద్వారా చిల్లర వ్యాపారము ప్రైవేటు వ్యక్తుల ద్వారా జరుగుచున్నది మరియు ఈ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (దుకాణము ద్వారా విక్రయించేందుకు లైసెన్సు మంజూరు మరియు లైసెన్సు షరతులు) నియమములు, 2012 ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంది.

దుకాణపు లైసెన్సుదారులు ఉద్దేశపూర్వకముగా సదరు నియమములను ఉల్లంఘిస్తూ, లైసెన్సు షరతులకు కూడా విఘాతము కలిగిస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వారిపై కేసులు బుక్‌చేయడం, లైసెన్సులు రద్దు చేయడం, భారీగా రాజీ ఫీజులు విధించడం వంటి చర్యలు వారిని భయపెట్ట లేక పోతున్నాయి. వీటిని లెక్కచేయకుండా ఉల్లంఘిస్తూ నేరాలకు పాల్పడుతునే ఉన్నారు. దుకాణదారులు నిరాటంకంగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నందునే ప్రజలలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. తద్వారా సాధారణ పౌర సంఘంలోను మరియు ప్రత్యేకముగా మహిళా సంస్థలలోను ప్రశాంతత కొరకై రోజు రోజుకు ఆందోళనలకు పూనుకుంటున్నారు.

ప్రభుత్వరంగ చిల్లర అమ్మకము ద్వారా ఖచ్చితమైన నిబంధనను అమలు చేసి దుకాణముల ద్వారా చిల్లర అమ్మకములో అట్టి అతిక్రమణలను నిర్మూలించుటకు ప్రభుత్వము నిశ్చయించింది. ఆ ప్రకారంగా, నియతము చేయబడిన తేదీ నుండి, కంపెనీల చట్టము, 2013 క్రింద నిగమితమొనర్చబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడ్ లేదా పూర్తిగా ప్రభుత్వముచే యాజమాన్యము వహించబడి, నియంత్రించబడి మరియు అధికారమీయబడిన ఏదేని ఇతర కార్పొరేషను ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి దుకాణము ద్వారా అమ్మకము జరిపే ప్రత్యేక హక్కును కలిగి యుండవలెను.

పై లక్ష్య సాధనకుగాను ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను తగురీతిగా సవరించడానికి నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలుపరచదలచుచున్నది.

కె. నారాయణ స్వామి,<br>
ఉప-ముఖ్యమంత్రి,<br>
వాణిజ్య పన్నులు మరియు ఎక్సైజ్.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించి వివరణ

బిల్లులోని ఖండములు 1(2),2లో నిర్దిష్టపరచిన విషయాలకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు లేదా నియమములు చేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేయబడిన అధిసూచన లేదా నియమములు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశింపబడినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున వుంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై వుంటాయి.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

కె. నారాయణ స్వామి,
ఉప-ముఖ్యమంత్రి,
వాణిజ్య పన్నులు మరియు ఎక్సైజ్.

----- x -----

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె. నారాయణ స్వామి,
ఉప-ముఖ్యమంత్రి,
వాణిజ్య పన్నులు మరియు ఎక్సైజ్.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.